రామానికి ఇవ్వాళ భలే కోపంగా ఉంది. రాయి తట్టుకుని చెప్పు తెగడం ఆరోసారి ఇది. పోనీ, కుట్టించుకుందామా అంటే, ససేమిరా వీలుపడ దనే వాడు అంగడివాడు. తప్పదు. వీటిని పారెయ్యాకా తప్పదు, కొత్త చెప్పులు కొనకా తప్పదు.

ఇప్పుడు రామానికి బాధగా ఉంది. పాత చెప్పులు పారేస్తున్నానే అని కాదు. కొత్త చెప్పులు కొనడానికీ, ఒకటో తేదికీ సంబంధం ఏడిచిందే అని. మరో పది రోజులు వెళితేగాని ఆ రావలసిన ఒకటీ రాదు. అంత వరకూ ఎలా మరి?

కాళ్లీడ్చుకుంటూ రూమ్‌కు చేరాక మనసంతా విసుగ్గా ఉంది. తిన్నగా వెళ్లి చాపమీద పడిపోయాడు. మూణ్ణెల్ల కిందట పదిహేనున్నర పెట్టి కొన్నా డా చెప్పుల్ని తను. ఆఫీసులో ఎల్. డి. సి. మొదలుకొని హెడ్డువరకూ ఎక్కడ కొన్నావని మెచ్చుకున్నారు. ఆ రోజునుంచీ ఈ రోజువరకూ, మధ్యలో ఎన్నిసార్లు తెగినా, అతి జాగ్రత్తగా వాడుకుంటూ వచ్చాడు రామం. కానీ, ఇవ్వాళ వాటికీ, తనకూ ఋణం తీరి

పోయింది వృ
రేపు వ
అందరూ తన
రనడంలో స
మరో పద్దైన
ఆలోచించి
గురించి ఒక
దనుకున్నాడు.
చేతికందిన
"మంజాల
టూంది. ఆవె
లయబద్ధంగా
చట్టుక్కు
టేశాడు.

తో ఆఫీసుకు ఎలా వెళ్లడం?
వంకా, తన వంకా వింతగా చూస్తా
లేదు. మరో మంచి జత కొనడానికి
ు.
బద్దలు కొట్టుకునేకన్నా, వాటి
ీఖు వరకు మరిచిపోవడం మంచి
ప్ వనం అందుకున్నాడు.
్యారంగా నడుచుకుంటూ వెళు
న్న హైహీల్స్ చెప్పుల శబ్దం,
'డ గడియారపు సంగీతంలా..."
కం మూసేసి దూరంగా గిరవా

తను దూరం చేసుకోదలుచుకున్న ఆలోచన, మొదటి పేజీలోనే ప్రత్యక్షమై కలవరపెడుతుందని తనకేం తెలుసు?

వీల్లేదు. ఎలాగైనా సరే, కొత్త చెప్పులు కొన వలసిందే. అతని మస్తిష్కంలో వెయ్యి ఆలోచనలు గిరగిరా తిరిగాయి. అన్నిట్లోకి ఒకటి నచ్చినట్టుంది. వెంటనే లేచి నిలబడ్డాడు. ట్రంకుపెట్టె అడుగున వెదికితే రెండు రూపాయలా పావలా దొరికింది. 'రేపటి నించి సిగరెట్లో?' అన్నాయి పెదవులు.

'బడ్డీకొట్టు శంకరం మంచివాడేలే. అప్పు పెడితే కాదనడు.' తనకు తానే సర్ది చెప్పుకున్నాడు.

'మరి కదులూ!' అన్నాయి కాళ్ళు.

# చెప్పులు

చకచకా కదిలాయి కూడాను. ఆ కదిలిన కదలడం, తిన్నగా మెయిన్ రోడ్డుగుండా వెళ్లి, రాజవీథి మలుపు తిరిగి, జి. ఎస్. చౌదరి ఇంటి ముందుగాని ఆగలేదు. రామం సంగతి చెప్పాడు.

జి. ఎస్. చౌదరి రసికుడు. కొద్దిగా తాగుతాడు కూడాను. కానీ, ఇవేవీ అప్పు ఇవ్వడానికి అడ్డురావు. పది రూపాయల నోటు ఉంగరాల వేళ్లలోంచి, కాలర్ చిరిగిన చొక్కా జేబులోకి వచ్చి పడ్డాయి.

"షెప్పులు కొనుక్కో, బ్రెదర్! షెప్పు లేస్కొని డాన్స్ షెయ్. గుడ్‌నైట్" అంటూ తనే డాన్స్ చేసినంత పనీ చేసి, లోపలికెళ్లి తలుపు వేసుకున్నాడు చౌదరి. లోపల సాకీ ఎదురుచూస్తూంది మరి!

అంగళ్లన్నీ తిరిగి తనకు నచ్చిన జత ధర అడిగితే పదమూడు చెప్పారు. బేరం చాలాసేపు చేశాక, తగ్గుతూ తగ్గుతూ వచ్చి, ఇహ లాభంలేదని ఆగిపోయిన ధర అది! మరో ముప్పావలా కోసం ఎవరి దగ్గిరికి వెళ్లడం? రామానికి చికాగ్గా ఉంది. 'పన్నెండు రూపాయలా పావలా కిచ్చేస్తే వీడిదేం పోయిందో?'

కడుపు కాఫీ కావాలంది. ఎదురు హోటల్లో దాని కోర్కె తీర్చేసి, సిగరెట్ ముట్టించి, జేబులో చూసు కుంటే ముప్పైరెండు పైసలు తగ్గాయి. అంటే, చెప్పులు కొనడానికి ఇంకా ఒక రూపాయీ, రెండు పైసలు కావాలి.

"అర్జెంటుగా రూపాయీ రెండు పైసలు కావాలి, గురూ! ఇస్తారా?" అని అడిగేంత చనువు తన కిక ఏ మిత్రుడి దగ్గిరా లేదు.

ముష్టివాళ్లు కాబోలు పాడుకుంటూ వస్తున్నారు. ఆ! — ... ఆ పాట ఎందులోది? ఏదో పాత సినిమా... ఊళ్లో ఆడుతూంది కూడాను. తను చూద్దామనుకునీ, ఇంతకుముందు రెండు పార్లా వీలుపడలేదు.

చెప్పులు ఒకటోతేదీవరకూ ఉంటాయి. ఈ సినిమా మాత్రం వెళ్లిపోతుంది. పైగా 'నేడే చూడండి' అని ఉంది. సినిమానా? చెప్పులా? మనస సందేహంలో పడింది. చెప్పులికి ఎలాగూ డబ్బు చాలదు. సినిమాకు మరీ ఎక్కువవుతుంది. కనుక సినిమాకే ఎక్కువ మెజారిటీ!

మళ్లీ ఆ ముష్టివాళ్లు తన మీద దాడిచేసే లోపు గానే బైలుదేరాలి. రిక్షా ఎక్కి 'శ్రీనివాస్'కు వెళ్లి పోయాడు రామం. సినిమా ఏం బాగాలేదు. నిద్ర వస్తూంది పైగా.

సగంలో లేచి బైటికి వచ్చేశాడు. ఆవలిస్తూ నడక సాగించాడు. చీకట్లో కళ్లు సరిగ్గా కనిపించడం లేదు. ఉన్నట్టుండి ఎదురు దెబ్బ తగిలింది కాలికి! రోడ్డు పక్కన కంచె కాబోలు, పక్కన పడి ఉంది. తీగె ముక్క మాత్రం అంగుళం లోతుకు దిగబడింది. రక్తం బొటబొటా కారిపోతూంది.

రామానికి మత్తు వదిలిపోయింది. చెప్పులమీదా, అంగడివాడిమీదా విసుక్కున్నాడు. జేబులోంచి రుమాలు తీసి రక్తస్రావాన్ని ఆపాడు. రిక్షా ఎక్కి రూమ్ చేరుకున్నాడు.

'ఛీ ఛీ పాడుచెప్పులు! ఇవ్వాళే తెగిపోవాలా?' మనసు లోనే తిట్టుకున్నాడు. గాయం బలే బాధ పెడుతూంది.

కాలి కట్టుతోనే ఆఫీసుకు వెళ్లాడు పది రోజులు.
ఎదురు చూసిన ఒకటో తారీఖు రానే వచ్చింది.
జీతం తీసుకున్నప్పటినుంచీ ఏదో గర్వం!
తిన్నగా వెళ్లి చౌదరి అప్పు తీర్చేశాడు.

కొత్త చెప్పులు బేరమాడకుండా పధ్నాలుగు రూపాయలకే కొన్నాడు. పాక్ చేయించుకొని రిక్షాలో వస్తూంటే ఏదో ప్రైవేట్ డిస్పెన్సరీ కనిపించింది. ఆగాడు.

ఇప్పుడో అయిదు రూపాయ లిచ్చి, గాయానికి ఏదైనా మందు రాయించుకు వెళదామన్న కోరిక కలిగింది. ఎంత త్వరగా మానితే అంత త్వరగా కొత్త చెప్పులు వేసుకోవచ్చన్న ఆశ!

డాక్టర్ పరీక్షించాడు. ఓ గంట తరవాత డాక్టర్లు పరీక్షించారు. ఆ తరవాత రామం కుడి కాలు తీసి వెయ్యవలసి వచ్చింది!

సెప్టిక్ అయిందని తేల్చారు డాక్టర్లు.

రామం చాలా పోగొట్టుకున్నాడు. అందులో ముఖ్య మైనవి ఉద్యోగం, చెప్పులూ,—వాటిని వేసుకునేందుకు కాళ్లూ!

చెప్పుల కివేమీ తెలియదు. పాకెట్టులోనించి విప్పి, ఎప్పుడు మమ్మల్ని వేసుకుంటారో నని, రెండు అంద మైన కాళ్లకోసం నిరంతర నిరీక్షణ చేస్తూనే ఉన్నా యవి!

—వై. దివాకరరావు

---

"ఆహ్వా!" అని మొహం పొడుగు చేసింది జయప్రద. "పర్వాలేదే! రెండు నెలలకే ప్రాజెక్టు నీళ్లు బాగా వంటబట్టినట్లున్నాయి." మూతి వంకరగా పెట్టి అతని కళ్లలోకి చూచింది.

"ఎగతాళి అనుకుంటున్నావా, జయా! ఇదిగో, చూడు, ట్రాన్స్‌ఫరు ఆర్డరు. నాకు హైదరాబాదుకు ట్రాన్స్‌ఫరు అయింది. అందులోనూ మన ఇంటిపక్కనే ఉన్న చీఫ్ ఇంజనీరు ఆఫీసుకు" అంటూ పాంటు జేబులోనుండి కాగితం తీసి అందించాడు శ్రీమతికి.

జయప్రద ఆ కాగితాన్ని అందుకుని, మడత విప్పకుండా రెండువేళ్లమధ్య ఉంచి ఆడించింది.

ఆ కాగితాన్ని జయప్రద అంత తేలికగా చూస్తుందని అనుకోలేదు చంద్రశేఖరరావు. పాపం! ఏం చేస్తాడు! బట్టలు మార్చుకోవడానికి లోపలికి వెళ్లాడు.

రిస్టువాచీ తీసి డ్రాయర్లో పెట్టాలని సొరుగు లాగాడు. ఆ సొరుగులో చిన్న కాగితాల కట్ట! ఆ రోజు, వారం రోజులక్రిందట, చీఫ్ ఇంజనీరు ఆహ్వేషాలతో వచ్చి తన బల్లమీద కొట్టిన కాగితాల కట్టకు కార్బన్ కాపీ!

చందనపు బొమ్మలా నిలబడిపోయాడు చంద్రశేఖర రావు.

వెనకనుండి అతని గరుకు గడ్డంమీద మెత్తని చెయ్యి చల్లగా తగిలింది. పేరంటాళ్లకు కోల్డు క్రీము పులుముకోవడంతో నగిషీలు నేర్చిన చెయ్యి అది.

జయప్రద అతని ముఖాన్ని తన ముందుకు తిప్పుకున్నది.

"ఓయి, నా వెర్రిబాగుల చంద్రుడూ! ఇది ఎడ్వర్టయిజ్‌మెంట్ యుగం! లౌడ్‌స్పీకర్లు పెట్టి బాకా ఊదితే తప్ప పొద్దుటే అందరికీ కావలసిన పండ్లపొడి కూడా అమ్ముడు పోదు. నీతికీ, నిజాయితీకి కూడా పబ్లిసిటీ కావాలి. తెలిసిందా? ఈ చిదంబర రహస్యం మన ముగ్గురినీ దాటి నలుగురి నోట్లో పడనీయకు! జాగ్రత్త" అని తన నోటితో అతని నోరు మూసేసింది. ★